# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక : 35 | సోమవారం 06, అక్టోబర్ 2025 | పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com


## జూబ్లీహిల్స్ బరిలో కాంగ్రెస్
# అభ్యర్థి ఎవరు?
### జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కాంగ్రెస్ దృష్టి

**అభ్యర్థి ఎంపికకు నలుగురితో జాబితా ఖరారు**

**అధిష్ఠానం ఆమోదానికి పంపిన టీపీసీసీ**

**రేసులో నవీన్ యాదవ్, సీఎన్ రెడ్డి, బొంతు, అంజన్‌కుమార్**

**ఈ సాయంత్రం ఢిల్లీకి భట్టి, మహేశ్‌కుమార్ గౌడ్, పొన్నం**

**బీసీ రిజర్వేషన్ల కేసుపై న్యాయవాదులతో చర్చలు**




**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. అభ్యర్థి ఎంపికపై రాష్ట్ర నాయకత్వం తన కసరత్తును పూర్తి చేసి, నలుగురు ఆశావహుల పేర్లతో కూడిన జాబితాను సిద్ధం చేసింది. ఈ జాబితాను పార్టీ అధిష్ఠానానికి పంపనుండటంతో, ఇప్పుడు అందరి దృష్టి ఢిల్లీ పెద్దల నిర్ణయంపైనే నిలిచింది. పార్టీ విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ఖరారు చేసిన తుది జాబితాలో నవీన్ యాదవ్, సీఎన్ రెడ్డి, బొంతు రామ్మోహన్, అంజన్‌కుమార్ యాదవ్ ఉన్నారు. ఈ నలుగురిలో ఒకరిని ఏఐసీసీ ఎంపిక చేసి అధికారికంగా ప్రకటించనుంది. స్థానికంగా బలమైన, గెలుపు గుర్రం అని భావించిన వారికే టికెట్ దక్కే అవకాశం ఉందని పార్టీలో చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో, రాష్ట్రానికి చెందిన కీలక నేతలు ఢిల్లీకి పయనం కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ రోజు

..మిగతా 2లో




# పాకిస్థాన్‌ను మట్టికరిపించిన భారత్


**మహిళల ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం**

**88 పరుగుల భారీ తేడాతో గెలుపొందిన టీమిండియా**

**భారత్ తరపున హర్లీన్ డియోల్ టాప్ స్కోరర్**

**మూడేసి వికెట్లతో చెలరేగిన క్రాంతి గౌడ్, దీప్తి శర్మ**

**పాక్ బ్యాటర్ సిద్రా అమీన్ ఒంటరి పోరాటం వృథా**



**శ్రీలంక, ప్రజాస్వరం :**

అది పురుషుల క్రికెట్ అయినా, మహిళల క్రికెట్ అయినా... వరల్డ్ కప్ చరిత్రలో పాకిస్తాన్ చేతిలో ఇప్పటివరకు భారత్ ఓడింది లేదు. ఇప్పుడు కూడా అదే ఆనవాయతీ కొనసాగింది. ఐసీసీ మహిళల ప్రపంచకప్ 2025లో భాగంగా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత మహిళల జట్టు అద్భుత విజయాన్ని నమోదు చేసింది. కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియం వేదికగా జరిగిన ఈ పోరులో టీమిండియా 88 పరుగుల భారీ తేడాతో పాక్‌ను చిత్తు చేసింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమష్టిగా రాణించి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. 248 పరుగుల లక్ష్యఛేదనలో పాక్ చేతులెత్తేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన

..మిగతా 2లో

## ప్రయాణికులపై
# అదనపు భారం

**బస్సు ఛార్జీలు పెంపు దుర్మార్గం**

**పేద, మధ్యతరగతి ప్రయాణికులపై నెలకు రూ.500 అదనపు భారం**

**విద్యార్థుల బస్సు పాసులు, టీ24 టికెట్ల ధరల పెంపు సమస్య**

**ఉచిత బస్సు పథకం విఫలత, సామాన్యుల నడ్డి విరుస్తున్నది**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

జంట నగరాల్లో బస్సు ఛార్జీల పెంపు నిర్ణయంపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఈ నిర్ణయం దుర్మార్గమని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ విమర్శించారు. సిటీ బస్సు ఛార్జీలను ఏకంగా రూ.10 పెంచడం పేద, మధ్యతరగతి ప్రయాణికులపై పెద్ద భారమని అన్నారు. ఈ పెంపుతో ఒక్కో ప్రయాణికుడికి నెలకు కనీసం రూ.500 వరకు అదనపు భారం పడుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల జేబులు కొల్లగొట్టే ఈ నిర్ణయంపై సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, విద్యార్థుల బస్సు

..మిగతా 2లో



## కిక్కిరిసిన రహదారులు

**దసరా సెలవులు ముగియడంతో విజయవాడ-హైదరాబాద్ హైవేపై భారీ రద్దీ**

**చిట్యాల, చౌటుప్పల్, పంతంగి టోల్‌ప్లాజాల వద్ద క్యూలు**

**బస్సులు, కార్లతో రోడ్లు నిండిపోయిన దృశ్యం**

**ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు ఫీల్డ్‌లో**

02

# బీసీల రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర

**తెలంగాణ బీసీలకు 42%రిజర్వేషన్‌పై మంత్రి పొన్నం కీలక వ్యాఖ్యలు**

**ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు నష్టం లేదంటూ స్పష్టం**

**"రెడ్డి జాగృతి" పేరుతో వ్యక్తిగత చర్యలకు వ్యతిరేకంగా హెచ్చరిక**

**బలహీన వర్గాల సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది**



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

తెలంగాణ ప్రభుత్వం బలహీన వర్గాల సామాజిక న్యాయాన్ని సాధించేందుకు తీసుకున్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నిర్ణయం రాజ్యాంగబద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అయితే ఈ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. "బీసీల

..మిగతా 2లో



# రూల్స్ మారాయి

**ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనపై కేంద్రం కఠిన నిర్ణయం**

**చలాన్ చెల్లింపు 45 రోజుల్లో తప్పనిసరి**

**ఐదు చలాన్ల కంటే ఎక్కువ ఉంటే లైసెన్స్ సస్పెండ్**

**వాహనదారులపై బాధ్యత, డిజిటల్ మానిటరింగ్, నోటీసులు**

02

## నకిలీ వాగ్దానాలు,
# చేతకాని పాలన

**కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు**

**బస్సు ఛార్జీల పెంపుతో ప్రజలపై భారమోపిందని ఆరోపణ**

**పేద, మధ్యతరగతి ప్రజల జీవనంపై ప్రభావం**

**ఛార్జీల పెంపు నిర్ణయాన్ని తక్షణం రద్దు చేయాలంటూ డిమాండ్**



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

తెలంగాణలో బస్సు ఛార్జీల పెంపు నిర్ణయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. నకిలీ వాగ్దానాలు, చేతకాని పాలన, మోసపూరిత హామీలతోనే కాంగ్రెస్ పాలన కొనసాగుతోందని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. "భారీగా బస్సు ఛార్జీల పెంపుతో తెలంగాణ ప్రజలపై కాంగ్రెస్ సర్కారు తీవ్ర భారాన్ని మోపుతోంది. ఇది సామాన్య ప్రజల జీవనంపై నేరుగా దెబ్బ తీసే నిర్ణయం. ఇలాంటి ప్రజా వ్యతిరేక నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్తేమీ కావు," అని కిషన్ రెడ్డి

..మిగతా 2లో



## ఆరు గ్యారంటీలు సహా అన్నిట్లో కాంగ్రెస్ ఫెయిల్

**జూబ్లీహిల్స్‌లో పర్యటించిన మాజీ మంత్రి హరీష్ రావు**

**కాంగ్రెస్ హామీలను విస్మరించిందని విమర్శ**

**ముస్లింలకు ప్రత్యేక బడ్జెట్‌ను నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్**

**డబ్బులు, మద్యానికి అమ్ముడుపోకుండా బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపు**

02

# నాలుగు రోజుల పాటు కుండపోత

**తెలంగాణలో మరోసారి భారీ వర్షా ల ప్రభావం**

**పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ**

**వాతావరణ శాఖ హెచ్చరిక**

**ద్రోణి, ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో వర్షా ల తీవ్రత పెరగనుంది**

**ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచన..**



02



## నకిలీ వాగ్దానాలు, చేతకాని పాలన

మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. "సామాన్యులు, విద్యార్థులు, రోజువారీ ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పేద ప్రజలపై ఆర్థిక భారం మోపే ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాను," అని తెలిపారు. బస్సు ఛార్జీల పెంపు నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పక్కనపెట్టి, రాజకీయ లాభాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు.



## జూబ్లీహిల్స్ బరిలో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు?

మొదటిపేజీ తరువాయి

సాయంత్రం ఢిల్లీ వెళ్లనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టులో వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాదులతో చర్చించడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని తెలుస్తోంది. అయితే, జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక కీలక దశలో ఉన్నప్పుడు నేతలు ఢిల్లీ వెళుతుండటంతో, అధిష్ఠానంతో ఈ అంశంపై కూడా చర్చించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. త్వరలోనే ఉపఎన్నిక షెడ్యూల్ వెలువడే అవకాశం ఉండటంతో, వీలైనంత త్వరగా అభ్యర్థిని ప్రకటించి ప్రచారంలోకి దూసుకెళ్లాలని కాంగ్రెస్ యోచిస్తోంది. దీంతో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ టికెట్ ఎవరిని వరిస్తుందనేది సర్వత్రా ఆసక్తి రేపుతోంది.

## బీసీల రిజర్వేషన్లు అడ్డుకునే కుట్ర

మొదటిపేజీ తరువాయి

రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు ఎలాంటి నష్టం కలిగించవు. ఇది బలహీన వర్గాలకు చేయూతగా ఉండే నిర్ణయం. రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రాహుల్ గాంధీ గారి ఆలోచన ప్రకారం ఈ చర్యను ముందుకు తీసుకెళ్తున్నాం" అని పేర్కొన్నారు. కొంతమంది వ్యక్తిగత స్థాయిలో "రెడ్డి జాగృతి" పేరుతో చేసే చర్యలు మొత్తం వర్గానికి సంబంధించినవిగా పరిగణించకూడదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కల్మషం రాకుండా, పెద్దలు బలహీన వర్గాలకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. "రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీలకు ఉన్న హక్కుల మాదిరిగా బీసీలకూ హక్కులు ఉండాలన్నదే మా ప్రయత్నం. అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయంతో బిల్లు ముందుకు వెళ్లింది. రాజకీయ పార్టీల మద్దతే ప్రజల మద్దతు" అని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, పీసీసీ, ఏఐసీసీ ఇన్‌చార్జ్ సూచనల మేరకు తాను, డిప్యూటీ సీఎం వాకాటి శ్రీహరి ఢిల్లీ వెళ్లి సీనియర్ న్యాయవాదులను కలవనున్నట్లు తెలిపారు. బలహీన వర్గాల సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.




## పాకిస్థాన్‌ను మట్టికరిపించిన భారత్

మొదటిపేజీ తరువాయి

పాకిస్థాన్ కెప్టెన్ ఫాతిమా సనా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్లు స్మృతి మంధాన (23), ప్రతిక రావల్ (31) శుభారంభం అందించారు. ఆ తర్వాత హర్లీన్ డియోల్ (46) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. జెమీమా రోడ్రిగ్స్ (32), దీప్తి శర్మ (25) కూడా రాణించారు. అయితే, చివర్లో వికెట్ కీపర్ రిచా ఘోష్ కేవలం 20 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 35 పరుగులు చేసి అజేయంగా నిలవడంతో భారత స్కోరు 247 పరుగులకు చేరింది. పాక్ బౌలర్లలో డయానా బేగ్ 4 వికెట్లు పడగొట్టింది. అనంతరం 248 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్‌ను భారత బౌలర్లు కట్టుదిట్టంగా కట్టడి చేశారు. పాక్ బ్యాటర్లలో సిద్రా అమీన్ (81) ఒంటరి పోరాటం చేసినా, ఇతర బ్యాటర్ల నుంచి ఆమెకు ఏమాత్రం సహకారం అందలేదు. నటాలియా పర్వైజ్ (33) మినహా మిగతా వారంతా విఫలమయ్యారు. భారత బౌలర్లలో క్రాంతి గౌడ్, దీప్తి శర్మ చెరో 3 వికెట్లు తీసి పాక్ పతనాన్ని శాసించారు. స్నేహ్ రాణాకు 2 వికెట్లు దక్కాయి. దీంతో పాకిస్థాన్ జట్టు 43 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ విజయంతో ప్రపంచకప్‌లో భారత్ తన ప్రస్థానాన్ని ఘనంగా కొనసాగిస్తోంది.

# రూల్స్ మారాయి

- ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనపై కేంద్రం కఠిన నిర్ణయం
- చలాన్ చెల్లింపు 45 రోజుల్లో తప్పనిసరి
- ఐదు చలాన్ల కంటే ఎక్కువ ఉంటే లైసెన్స్ సస్పెండ్
- వాహనదారులపై బాధ్యత, డిజిటల్ మానిటరింగ్, నోటీసులు

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

రహదారులపై వాహనదారులు ట్రాఫిక్ రూల్స్‌ను విరుద్ధంగా పాటిస్తుంటే, ఇకపై కేంద్రం సీరియస్ చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకుంది. ముఖ్యంగా చలాన్ల చెల్లింపులో నిర్లక్ష్యం చూపితే తగిన మూల్యం చెల్లించడం తప్పనిసరిగా, లేదంటే వాహనదారులు భారీ శిక్షలు పొందవచ్చు. కేంద్ర రవాణాశాఖ ఇటీవల సెంట్రల్ మోటార్ వెహికిల్స్ రూల్స్ 1989 లో కీలక సవరణలను ప్రతిపాదించింది.



**చలాన్ చెల్లింపు కోసం కొత్త నియమాలు**

చెల్లింపు గడువు: ఇప్పటి వరకు 90 రోజులలో చలాన్లు చెల్లించాలి. కొత్త నిబంధనల ప్రకారం, ప్రతి చలాన్‌ను 45 రోజుల్లో చెల్లించాల్సి ఉంటుంది. లైసెన్స్ రద్దు: ఒక వాహనంపై ఐదు చలాన్లకు మించి ఉంటే, సంబంధిత అథార్టీ డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయవచ్చు. వాహన స్వాధీనం: చలాన్ చెల్లించకపోతే, పోలీసులకు ఆ వాహనాన్ని స్వాధీనం చేసుకునే అధికారం ఉంటుంది. లావాదేవీలు నిలిపివేత: చలాన్ల చెల్లింపు సకాలంలో జరగకపోతే, ఆ వాహనంపై అన్ని రవాణా లావాదేవీలు నిలిపివేయబడతాయి. అంటే, వాహనం అమ్మకం, కొనుగోలు, లైసెన్స్‌లో చిరునామా, పేరు మార్పు, రెన్యువల్ ఇలా ఏమీ జరగదు.

**డ్రైవింగ్ బాధ్యతపై కొత్త నిబంధనలు**

ప్రస్తుతం చలాన్లు వాహన యజమాని పేరుతో మాత్రమే జారీ అవుతున్నాయి. అయితే కొత్త రూల్స్ ప్రకారం, వాహనం నడిపిన వ్యక్తి అసలు యజమాని కాకపోతే, డ్రైవింగ్ చేసిన వ్యక్తి బాధ్యుడిగా లెక్కింపబడతారు.చలాన్ల మానిటరింగ్, నోటీసుల విధానం కేంద్రం ప్రతిపాదించిన డ్రాఫ్ట్ రూల్స్ ప్రకారం:చలాన్ల జారీ, చెల్లింపు, అప్పీల్ చేయడం వంటి అంశాలు డిజిటల్ మానిటరింగ్ మరియు ఆటోమేషన్ ఆధారంగా వేగవంతం చేయబడతాయి. నిబంధనలు ఉల్లంఘిస్తే, సంబంధిత అధికారులు మూడురోజుల్లో ఇలక్ట్రానిక్ నోటీసు, 15 రోజుల్లో ఫిజికల్ నోటీసును జారీ చేయాల్సి ఉంటుంది. కేంద్ర రవాణా శాఖ ప్రతిపాదించిన ముసాయిదా నిబంధనలపై అభ్యంతరాలు, సూచనలు ఉంటే రహదారి రవాణా మంత్రిత్వశాఖలోని అదనపు కార్యదర్శికి పంపవచ్చని కేంద్రం తెలిపింది. అదనంగా, ఈమెయిల్ ద్వారా కూడా అభ్యంతరాలను పంపవచ్చని (commentsmorth@gov.in) సూచించింది. ఈ సవరణల ప్రధాన లక్ష్యం వాహనదారులలో ట్రాఫిక్ రూల్స్ పట్ల మరింత జాగ్రత్త, బాధ్యత పెంపొందించడం. ఇకపై చలాన్లపై నిర్లక్ష్యం ప్రదర్శించే వారిని కఠిన చర్యలకు లోన చేయడం ద్వారా రహదారుల భద్రతకు కీలకంగా దోహదం అవుతుంది.

# కిక్కిరిసిన రహదారులు

- దసరా సెలవులు ముగియడంతో విజయవాడ- హైదరాబాద్ హైవేపై భారీ రద్దీ
- చిట్యాల, చౌటుప్పల్, పంతంగి టోల్‌ప్లాజాల వద్ద క్యూలు
- బస్సులు, కార్లతో రోడ్లు నిండిపోయిన దృశ్యం
- ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు ఫీల్డ్‌లో

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

దసరా సెలవులు ముగియడంతో విజయవాడహైదరాబాద్ జాతీయ రహదారి పై వాహనాల రద్దీ పెరిగిపోయింది. పల్లెలలో



పండుగ జరుపుకున్న ప్రజలు తిరిగి నగరాలకు బయలుదేరడంతో హైవే పై భారీ ట్రాఫిక్ కనిపిస్తోంది. కార్లు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు వరసగా కదులుతూ పొడవైన క్యూలు ఏర్పడ్డాయి. చిట్యాల, చౌటుప్పల్, పంతంగి టోల్ ప్లాజాల వద్ద వాహనాల క్యూలు కిలోమీటర్ల దూరం వరకూ కొనసాగుతున్నాయి. వాహనాలు చాలా నెమ్మదిగా కదులుతుండగా, బస్సులు ప్రయాణికులతో నిండిపోయాయి. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండేందుకు పోలీసులు ఫీల్డ్‌లో వాహనాలను క్రమబద్ధీకరిస్తూ పరిస్థితిని నియంత్రించే ప్రయత్నం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. హిమాయత్‌సాగర్ సమీపంలో ఔటర్ రింగ్ రోడ్‌పై రోడ్డు ప్రమాదం జరిగింది. ఆరు కార్లు ఒకదానితో ఒకటి ఢీకొని ఘర్షణకు గురయ్యాయి. శంషాబాద్ నుంచి గచ్చిబౌలి వెళ్ళుతున్న దారిలో ముందుగా వెళ్తున్న కారు డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయడంతో ఈ ఘటనా చోటుచేసుకుంది. ప్రమాదం కారణంగా దాదాపు 2 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న పెట్రోలింగ్ సిబ్బంది, రాజేంద్రనగర్ పోలీసులు ఘటనస్థలానికి చేరి ట్రాఫిక్‌ను సక్రమం చేశారు. ఏక కాలంలో ఎయిర్‌బ్యాగ్‌లు తెరుచుకోవడంతో, ప్రమాదానికి గురైన కార్లలో ప్రయాణిస్తున్నవారికి గాయాలు అందలేదు.

## నాలుగు రోజుల పాటు కుండపోత

- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ.. వాతావరణ శాఖ హెచ్చరిక
- ద్రోణి, ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో వర్షాల తీవ్రత పెరగనుంది
- ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచన..

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :



తెలంగాణ రాష్ట్రం మరోసారి భారీ వర్షాల ప్రభావానికి లోనయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. రాబోయే నాలుగు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందని వారు తెలిపారు. వర్షాల తీవ్రత దృష్ట్యా పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేశారు. అధికారుల వివరాల ప్రకారం, రాష్ట్రంలోని అధికభాగం ప్రాంతాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, కొన్నిచోట్ల మాత్రం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వానలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ సమయంలో వాతావరణంలో తేమ శాతం ఎక్కువగా ఉండటం, గాలి దిశల్లో మార్పులు చోటుచేసుకోవడం వర్షాల తీవ్రతను పెంచే అవకాశం ఉన్నట్లు సూచించారు. వాతావరణ శాస్త్రజ్ఞులు చెబుతున్న ప్రకారం, దక్షిణ కర్ణాటక నుంచి తమిళనాడు అంతర్భాగాల వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. అదే విధంగా, తమిళనాడు తీరం వెంబడి నైరుతి బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఈ రెండు వ్యవస్థల ప్రభావం వల్లే ప్రస్తుతం తెలంగాణలో వర్షాలు విస్తృతంగా కురుస్తున్నాయని అధికారులు తెలిపారు. ఇప్పటికే ఆదివారం నాడు కూడా రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో వర్షాలు నమోదయ్యాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, వరంగల్, నిజామాబాద్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి. కొన్నిచోట్ల తాత్కాలికంగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. వాతావరణ శాఖ ప్రజలకు జాగ్రత్తలు పాటించాలని సూచించింది. వర్షాల సమయంలో బయటకు వెళ్లకుండా ఉండటం, విద్యుత్ స్తంభాలు, పెద్ద చెట్లు దగ్గర నిలబడకూడదని హెచ్చరించింది. వ్యవసాయరంగానికి ఇది శుభవార్తగా మారవచ్చని, ముఖ్యంగా రబీ పంటలకు తగినంత తేమ అందే అవకాశం ఉందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు.

## ప్రయాణికులపై అదనపు భారం

మొదటిపేజీ తరువాయి

పాసులు, టీ24 టికెట్ల ధరలను కూడా పెంచినట్లు గుర్తు చేశారు. కనీస ఛార్జీలపై 50 శాతం ధర పెంపు అంటే ఇది ప్రజలపై అన్యాయం చేయడమేనని కేటీఆర్ అన్నారు. ఉచిత బస్సు పథకంతోనే ఆర్టీసీ దివాలా తీసిందని, సంస్థను గట్టెక్కించాల్సిందిపోయి ఇప్పుడు సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఆయన విమర్శించారు.సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ ప్రజలపై కక్ష పెంచుకున్నారని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు.



## ఆరు గ్యారంటీలు సహా అన్నిట్లో కాంగ్రెస్ ఫెయిల్

- జూబ్లీహిల్స్‌లో పర్యటించిన మాజీ మంత్రి హరీష్ రావు
- కాంగ్రెస్ హామీలను విస్మరించిందని విమర్శ
- ముస్లింలకు ప్రత్యేక బడ్జెట్‌ను నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్
- డబ్బులు, మద్యానికి అమ్ముడుపోకుండా బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపు

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పర్యటించిన మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా "బాకీ కార్డులు" పంచి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బకాయిల ప్రభుత్వం అంటూ ఎద్దేవా చేశారు. మీడియాతో మాట్లాడిన హరీష్ రావు.. "ఆరు గ్యారంటీలు సహా అన్నింటిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయింది. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని విస్మరించింది. ఈ పరిస్థితి మారాలంటే రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలి. అప్పుడే కాంగ్రెస్‌కు బుద్ధి వస్తుంది," అని వ్యాఖ్యానించారు. ముస్లింల సంక్షేమం పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని హరీష్ రావు ఆరోపించారు. "ముస్లింలకు ఇస్తామన్న ప్రత్యేక బడ్జెట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది. ముస్లిం వ్యక్తిని ఉపముఖ్యమంత్రిగా చేసిన ఘనత మాత్రం కేసీఆర్‌దే," అని ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి పై కూడా హరీష్ రావు తీవ్రంగా దాడి చేశారు. "కొడంగల్ నియోజకవర్గంలో మస్జిద్‌లు, దర్గాలను కూల్చిన చరిత్ర రేవంత్ రెడ్డిది. అన్ని వర్గాల అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే సాధ్యమైంది," అని చెప్పారు. చివరిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, "డబ్బులు, మద్యానికి అమ్ముడుపోవద్దు. కాంగ్రెస్ పెట్టే ప్రలోభాలను ఎడమచేత్తో నెట్టేసి బీఆర్ఎస్‌కు ఓటు వేయండి. ప్రజల సంక్షేమం కోసం కేసీఆర్ చేసిన పనులను గుర్తుంచుకోండి," అని హరీష్ రావు పిలుపునిచ్చారు.

# అఖిలరాజ్ ఫౌండేషన్ మండల అధ్యక్షుడిగా కోరె శేఖర్






**దౌల్తాబాద్, అక్టోబర్ 5 ప్రజాస్వరం :** అఖిలా రాజ్ ఫౌండేషన్ సేవా సంస్థ మండల అధ్యక్షునిగా మండల పరిధిలోని ముబారస్ పూర్ గ్రామానికి చెందిన కోరే శేఖర్ ను ఎన్నుకున్నట్లు దుబ్బాక నియోజకవర్గం బాధ్యుడు బిట్ల భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షులుగా అంతొల్ల అంజి (దొమ్మాట ), చింతకింది రాజు (మల్లేశం పల్లి ), కార్యదర్శులుగా కర్ణాకర్ (ముబారస్ పూర్) బొల్లం రాజేష్ (సూరంపల్లి ), కోశాధికారిగా గొల్లపల్లి ప్రేమ్ ని నియమించినట్లు తెలిపారు. నిరు పేదలకు అండగా నిలవడమే లక్ష్యంగా, పేదరికంతో చదువుకు దూరం అవుతున్న వారిని ఆదుకోవడమే ధ్యేయంగా అఖిల రాజ్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. మండల వ్యాప్తంగా ఫౌండేషన్ సేవలు సంపూర్ణంగా అందించడానికి కమిటీని నియామకం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.



# పాదయాత్ర భక్తులకు అన్నదానం

**తాండూరు, అక్టోబర్ 5 (ప్రజా స్వరం):** హిందూ ఉత్సవ కేంద్ర సమితి తాండూరు ఆధ్వర్యంలో ఈ నవరాత్రుల భాగంగా తుల్జాపూర్ భవాని మాత దర్శనానికి వెళ్లే పాదయాత్ర భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు, పర్యాద రామకృష్ణ, కుమార్ వాల్మీకి, మంతన్ గౌడ్ అశోక్, మిర్చి వెంకట్ , పరమేష్, కోట్ల రాజు, తాంద్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.








# అలయ్ బలయ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**పరిగి, అక్టోబర్ 5(ప్రజా స్వరం):** పరిగి మున్సిపాలిటీ పరిధిలోని సయ్యద్ మల్కాపూర్ లో ఆదివారం ముదిరాజ్ సమన్వయ సంఘం ఆధ్వర్యంలో అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నీ ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే స్థానిక నాయకులు,సంఘ సభ్యులతో కలిసి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించి పరస్పరం దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.










## ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసిన
# బీఆర్ఎస్ నాయకులు

**జవహర్ నగర్,అక్టోబర్ 5( ప్రజాస్వరం):** మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని ఆదివారం బోయిన్పల్లి లోని క్యాంప్ కార్యాలయంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ చెందిన బిఆర్ఎస్ నాయకుడు బండకింది ప్రసాద్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి దసరా మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు రమేష్ చారి, బూడిదవెంకటేష్, బోయిన్పల్లి నరసింహ, బత్తినిఅశోక్ గౌడ్, బాలస్వామి, రాహుల్,అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు బీజేపీ ఆధ్వర్యంలో అలయ్ బలయ్



**తాండూరు, అక్టోబర్ 5 (ప్రజా స్వరం) :** తాండూర్ పట్టణంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్ ఏర్పాటుచేసిన అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ మారుతి కిరణ్ బూనేటి ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# దౌల్తాబాద్‌లో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు









**దౌల్తాబాద్, అక్టోబర్ 05 (ప్రజాస్వరం) :** మండల కేంద్రమైన దౌల్తాబాద్ పాపమ్మ గడ్డ ప్రాంతంలోని గీతం దుర్గమ్మ దేవాలయం నవరాత్రి ఉత్సవాలకు ఈ సంవత్సరం కూడా ప్రాముఖ్యత అధికంగా ఉండింది. భక్తుల సహకారంతో నిర్మితమైన ఈ ఆలయం, ప్రాంతీయ ఆధ్యాత్మికతకు కేంద్రంగా మారి, తొమ్మిది రోజులపాటు అమ్మవారి అవతారాలను విశేషంగా ప్రతిబింబించింది. ప్రతి రోజు భక్తులు అమ్మవారి వివిధ అవతారాలను దర్శించి, విశిష్ట పూజలు, హోమాలు, కళ్యాణోత్సవం, నమస్కార కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తి నాదాలతో మార్మోగి, పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఉత్కంఠభరితంగా నింపింది. నవరాత్రుల చివరి రోజు ఘనంగా నిర్వహించిన దుర్గ భవాని శోభాయాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఉత్సవ విగ్రహాన్ని దౌల్తాబాద్ ప్రధాన వీధుల గుండా ఊరేగింపజేసి, భక్తులు డప్పులు, తాళాలు, మంగళహారతులతో "జై దుర్గమ్మ" నినాదాలతో ఊరేగింపును మరింత ఉత్సాహవంతంగా చేశారు. "శోభాయాత్ర అమ్మవారి శక్తి, విజయాన్ని ప్రజల మధ్య ప్రతిబింబింపజేస్తుంది. చెడు శక్తులపై మంచి విజయం సాధించిన సంకేతం" అని భక్తులు ఉత్సవంలో పాల్గొని అమ్మవారి కృపను పొందిన ఆనందంతో, ఊరేగింపు ముగింపు, హారతి, ప్రసాదం కార్యక్రమాలలో భాగమై నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. "అమ్మవారి అనుగ్రహం ప్రతి ఇంటికి శాంతి, ధైర్యం, సంపద తీసుకువచ్చింది. ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలు మరింత వైభవంగా జరగాలి" అని అమ్మవారిని కలుసుకున్నారు. కార్యక్రమంలో చివరిగా అమ్మవారికి తొమ్మిది రోజు పూజ అందుకున్న చీరలను వేలం ద్వారా భక్తులు కొనుగోలు చేయడం జరిగింది వచ్చిన ప్రజలకు ఆలయ నిర్వాహకులు అమ్మవారిని వచ్చిన ప్రసాదాలను తయారు చేసి భక్తులకు ప్రసాదం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆమె



సెంటు బాటిళ్లు
ఒంటినిండ గుమ్మరించుకున్న
రాని
పరిమళమేదో
ఆమె నవ్వు నుంచి
వెదజల్లుతున్నది
బహుశా
మనిషి తత్వం
మానవత్వం
ఆమెలో బతికుండడం వల్ల
కావోచ్చు

లక్షలు గుమ్మరించి
కౌన్సిలింగ్ క్లాసులు విని
కొనుక్కొచ్చుకున్న
ఆత్మవిశ్వాసం
ఆమె చిచిరునవ్వు ముందు
మోకరిల్లింది

పొదరు డబ్బీలు
క్రీముల ట్యూబులు
లెక్కకుమించి ఎక్కిన
బ్యూటిపార్లర్ల మెట్లు
అద్ది అద్ది రుద్ది రుద్ది
అరువు తెచ్చుకున్న అందం
అడవి మల్లె తీగలెక్క
అల్లుకపోయే ఆమె

ఆప్యాయతల ముందు
సూర్యబింబమోలే
ప్రజ్వలిస్తున్న
ఆమె ముఖారవందం ముందు
తెల్లాబోయుంది

నాలుగు గొడల మధ్య
నేర్చుకున్న
పాఠాలు కాదు ఆమె జీవితం
నాలుగు తొవ్వలల్ల నడిశిన
అనుభవం
శ్రమజీవన సౌందర్యత్వం
మలిగిపోని మానవత్వం
ఆమె జీవితత్వం.

**చెన్న రాజు,**
**కవి, ఉపాధ్యాయుడు**
**9908010610**

# ఆరు గ్యారెంటీలతో ప్రజలను కాంగ్రెస్ ఆగం చేసింది

- **స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ కష్టపడాలి గెలవాలి**
- **మడుగులపల్లి మండల స్థానిక సన్నాహక సభలో మాజీ ఎమ్మెల్యేలు**





**మిర్యాలగూడ/ మాడుగులపల్లి అక్టోబర్ 05 (ప్రజా స్వరం) :** మాడుగుల పల్లి మండల కేంద్రంలో, వివిఎన్ గార్డెన్స్ లో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం నిర్వహించారు. మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు శ్రీ నల్లమోతు భాస్కరరావు,నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ హాజరయ్యారు.ఈ సందర్భంగ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని 22 నెలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో వక్కో వ్యక్తికీ పడ్డ బాకీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేయండి అంటూ వచ్చే కాంగ్రెస్ నాయకుల నుండి వసూల్ చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు పడ్డ బాకీ కార్డును ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించాలని సూచించారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి కేసీఆర్ పరిపాలన కంటే మేము అద్భుతం గాపాలన చేస్తామని మాకు అవకాశం ఇవ్వండి అంటూ ప్రజలల్లోకి వెళ్ళి ఆరు గ్యారెంటీలు అంటూ 420 హామీల కార్డు ఇచ్చి ప్రజలను అత్యాశకు గురి చేసి ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి రావడం జరిగిందని అన్నారు.100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి 22 నెలలు గడుస్తున్నా గ్యారెంటీలు అమలు చేయలేదని అన్నారు. రైతులకి ఇస్తామని చెప్పిన రైతుబంధు ఇవ్వలేదు ,రైతు ఋణమాఫీ చేయలేదు పైగా రైతు రాజు చేస్తామని చెప్పి రైతులను రోడ్డు మీద నిలబెట్టారన్నారు.మహిళలకు ఇస్తామన్నా రూ.2500/ ఇవ్వలేదు, వృద్ధులకు, వితంతువులకి, వికలాంగులకి పెన్షన్స్ పెంచనులేదు, కళ్యాణలక్ష్మీ లక్ష రూపాయలు కేసీఆర్ ఇస్తే తులం బంగారం ఇస్తామని ఆశ చూపారంటూ.కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి మాటలకు,ఆశపడ్డ మా మహిళా సోదరీమణులు బోల్తా పడ్డారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలల్లో చేసిన అప్పుల లెక్కలు కనిపిస్తున్నాయి కానీ రాష్ట్రంలో మాత్రం అభివృద్ధి సున్నా. ప్రజలు చైతన్యవంతులైన్నారు, అని గమనిస్తున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటేయ్యండి అంటూ వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇదిగో మా బాకీ కార్డు, మాకు రావాల్సిన బాకీ ఇవ్వండి అంటూ అడగాలని ఈ సందర్భంగా కోరారు.ఇట్టి కార్యక్రమంలో పలుట్ల బాబయ్యా ,మోసిన్ అలీ, నవీన్ రెడ్డి,రాములు గౌడ్, పోకల రాజు ,శ్రీనివాస్ రెడ్డి ,పగిళ్ల సైదులు, నరేందర్ రెడ్డి ,కాసిం, మారుతి వెంకటరెడ్డి,యాదగిరిరెడ్డి ,ఇంద్రారెడ్డి ,సతీష్ ,శ్రావణ్ రెడ్డి, కోటిరెడ్డి, వెంకటాచారి ,అఫ్జల్, సైదులు, ,కర్ర శ్రీను ,గడ్డ శ్యామ్ ,శర్మ, కృష్ణయ్య,జంగయ్య ,గోవర్ధన్ ,ఫంక్షనల్ చారి, మరియు మాజీ ఎంపీటీసీలు మాజీ జడ్పీటీసీలు మాజీ సర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టేందుకు ముందుకు రావాలి

- **బాల్య వివాహాలను నిర్మూలించడానికి ప్రతిఒక్కరు సహకరించాలి**
- **బాల్య వివాహాలతో అమ్మాయి జీవితంలో ఎన్నో అనర్థాలు వస్తాయి**
- **సాధన ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ బి.రమేశ్**





**పెద్దేముల్, అక్టోబర్ 05(ప్రజాస్వరం):** బాల్యవివాహాలతో అమ్మాయిల జీవితాల్లో ఎన్నో అనర్థాలు వస్తాయని సాధన ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ బి.రమేశ్ అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండల పరిధిలోని మన్‌సాన్‌పల్లి, మదనంతాపూర్, కొండాపూర్, రేగొండి, తింసాన్‌పల్లి, నాగులపల్లి, సిద్దన్న మడుగు తండా, తట్టేపల్లి, పాషాపూర్, జయరాం తండా(ఓ) గ్రామాల్లోని దేవాలయాలు, చర్చీలు, మస్జీదుల ఆవరణలో బాల్యవివాహాల నిర్మూలన బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లాలో బాల్య వివాహాలను నిర్మూలించడానికి ప్రతిఒక్కరు సహకరించాలని తెలిపారు. బాల్య వివాహాలు చేయడం ద్వారా అమ్మాయి జీవన విధానంలో, మానసిక స్థితిలో పరిపక్వత చెందక భవిష్యత్తులో వారి జీవితంలో ఎన్నో రకాల నష్టాలు జరుగుతాయని చెప్పారు. బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఏళ్లు వయసు దాటిన తర్వాతనే వివాహాలు చేయాలని స్పష్టం చేశారు. సమాజంలో బాల్య వివాహాలు జరిగితే చైల్డ్‌లైన్ 1098, పోలీస్ శాఖ 100 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రుక్కిబాయి, మాజీ ఎంపీటీసీ కమల బాయి బాబుసింగ్, సాధన సంస్థ ప్రతినిధులు నర్సింహులు, గుమ్మడి రమేష్, రోజా, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు



- **వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మెతుకు ఆనంద్**

**వికారాబాద్,అక్టోబర్ 5(ప్రజా స్వరం):**

వికారాబాద్ పట్టణంలోని తన నివాసంలో పట్టణ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులతో సమావేశమైన వికారాబాద్ జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్. సమావేశంలో భాగంగా నాయకులు కిషోర్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల అమలులో అనుసరిస్తున్న వైఖరి, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా బీసీ లకు చేస్తున్న ద్రోహం వంటి అనేక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని పెట్టుకుని కాలయాపన చేస్తోంది అని అన్నారు .కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న విధానాలు, తీసుకువస్తున్న ఆర్డినెన్స్, బిల్లు, జీవో అన్ని కూడా నాటకాలు ఆడుతున్న ట్లు ఆరోపించారు. బీసీల పట్ల చిత్తశుద్ధి లేకపోవడం ఇందుకు ప్రధాన కారణం. ఈ నాటకాలన్నీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలను మోసం చేయడంలో దిట్ట. 42% ఇచ్చిన జీవోను తన అనుచరుల ద్వారా కోర్టు వివాదాల్లోకి లాగి ఎన్నికలను వాయిదా వేయించాలని పక్క ప్రణాళికతో సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాన్ని బీ ఆర్ ఎస్ పార్టీ తరుపున ప్రజలకు వివరించాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మోసాలను, ప్రజల పట్ల వహిస్తున్న నిర్లక్ష్యాలను ప్రచార అస్త్రాలుగా ఉపయోగించుకోవాలి అని తెలిపారు. బీసీ రిజర్వేషన్లు, ఇతరత్రా హామీల అమలు మీద కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీసేలా ప్రజలను చైతన్యవంతులను చేయాలి అని అన్నారు. భవిష్యత్తులో చేపట్టబోయే కార్యాచరణపై ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలి. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ పట్టణ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ అనంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి, వికారాబాద్ పట్టణ పట్టణ బీ ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ల్రామస్వామి, నాయకులు మంచన్పల్లి సురేష్, పట్టణ జనరల్ సెక్రెటరీ గాండ్ల మల్లికార్జున్, పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు సుభాన్ రెడ్డి, పట్టణ మైనారిటీ విభాగం అధ్యక్షులు ముర్తుజా అలీ, పట్టణ సోషల్ మీడియా అధ్యక్షులు మల్లేష్ నాయకులు, వేణుగోపాల్, బూరుగుపల్లి అనంతరెడ్డి, ఫరీద్, నరసింహ, వరుణ్, రాము పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేద ప్రజలకు వరం

- **మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్**

**శామీర్‌పేట, అక్టోబర్ 05 (ప్రజాస్వరం) :**

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆపన్నహస్తం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహకరిస్తున్న మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ కి, కృతజ్ఞతలు తెలిపారు. మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నరసింహులు యాదవ్ అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కేశవరం గ్రామానికి చెందిన కాసుల మల్లేష్ కి 27,500 / ఇరవై ఏడు వేలు, ఉప్పెన కృష్ణవేణి కి 60,000/ వేల రూపాయల చెక్కుని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఏదైనా జబ్బు చేసిన నిరు పేదలు ఆసుపత్రుల్లో వైద్య చికిత్స చేసుకున్న తర్వాత అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వారికి నిధులు మంజూరు చేయడం చాలా సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శేఖర్, మైనార్టీ నాయకులు యూసుఫ్, ఇతర కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**మిర్యాలగూడ/ మాడుగులపల్లి అక్టోబర్ 05 (ప్రజా స్వరం) :**

మాడుగులపల్లి మండల కేంద్రంలోని ఆదివారం బిజెపి కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం స్థానిక ఎన్నికలపై పాత కొత్త రిజర్వేషన్ల ప్రాతిపదికన అభ్యర్థుల జాబితాను రూపొందించుటకు చర్చలు జరిపారు.ఆ మేరకు సమర్థవంతమైన అభ్యర్థులను ప్రకటించేందుకు పలువురు పేర్లను పార్టీ నాయకులు పరిశీలించి వారి వివరాలను అధిష్టానానికి పంపాలని చర్చించి అందులో భాగంగా ఆశావాహులు ఎవరైతే ఉన్నారో వారి అభ్యర్థనను స్వీకరించారు. కష్టపడిన ప్రతి కార్యకర్త ఏదో ఒక స్థానంలో పోటీ చేయాలని అందుకు తగిన విధంగా అందరికీ న్యాయ సంహితంగా ఉండాలని వారు భావించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకటరెడ్డి ,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మకంటి నరసింహ, బీజేవైఎం జిల్లా నాయకులు కడియం సైదులు, మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మణ్ ,మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు రాచకొండ దశరథ, సోషల్ మీడియా కన్వీనర్ దారమల్ల నాగరాజు, మండల నాయకులు బోలగాని ప్రభాకర్ గౌడ్ ,గుడుగుంట్ల శ్రీనివాస్, చిలుముల శ్రీనివాసరెడ్డి ,కొల్లు వీరస్వామి, నంద్యాల శ్రీనివాస్, పుల్లెంల శివ జూలకంటి వెంకటరెడ్డి ,కాటం మురళి ,దర్శనం భార్గవ్, కడియం సుధాకర్ ,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు



- **దేశ అభ్యున్నతికి శతాబ్దకాల సేవలతో నిలిచిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్**

**దౌల్తాబాద్, అక్టోబర్ 5 (ప్రజాస్వరం) :**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అవతరించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ మరియు రాయపోల్ కేంద్రాలలో వేర్వేరుగా శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి ప్రధాన వీధులలో స్వయంసేవకులు పదసంచాల్ నిర్వహించి దేశభక్తి నినాదాలతో మార్మోగించారు. అనంతరం జరిగిన సభలో వక్తలుగా పాల్గొన్న సత్యం, రజనీకాంత్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ శతాబ్దకాల ప్రయాణం దేశ చరిత్రలో ఒక విశిష్ట ఘట్టమని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ 1925లో నాగపూర్‌లో డాక్టర్ కేశవ్ బాలిరామ్ హెడ్గేవార్ గారి స్ఫూర్తితో ఆవిర్భవించి, భారతీయ సాంస్కృతిక విలువలను కాపాడుతూ, దేశ సమైక్యత కోసం నిరంతరంగా పనిచేసిందని తెలిపారు. దేశం ఎదుర్కొన్న ప్రతి సంక్షోభ సమయంలో, అది స్వాతంత్ర్య పోరాటం కావచ్చు, యుద్ధకాల సేవలు కావచ్చు, లేదా ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యలైనా, స్వయంసేవకులు ముందుండి సేవలందించారని అన్నారు. ఆర్ఎస్ఎస్ గత వంద సంవత్సరాలలో విద్య, ఆరోగ్యం, గోసంరక్షణ, గ్రామాభివృద్ధి, సామాజిక సమైక్యత, యువజన సేవా కార్యక్రమాలు వంటి అనేక రంగాలలో అచంచలమైన కృషి చేసింది. లక్షలాది మంది స్వయంసేవకులు దేశమంతా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ "సేవా పరమో ధర్మః" అనే ధ్యేయాన్ని ఆచరణలో చూపుతున్నారని చెప్పారు. వక్తలు మరింతగా మాట్లాడుతూ, “మహిళలను మాతృమూర్తులుగా గౌరవించే సంస్కృతి ప్రపంచంలో ఎక్కడా లేదు. భారతదేశం మాత్రమే ఆ గౌరవాన్ని నిలబెట్టిన దేశం. ఈ సంస్కృతిని కాపాడి భవిష్యత్ తరాలకు చేరవేయడం ప్రతి పౌరుడి బాధ్యత,” అని పేర్కొన్నారు. నేటి సమాజంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు. ఒక స్వయంసేవకుడు తన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవడంతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరిని ప్రేమ, సేవ, సహకార దృక్పథంతో చూడాలని చెప్పారు. దేశం కోసం త్యాగం చేసిన భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, వీర సావర్కర్ వంటి మహానుభావుల స్ఫూర్తిని స్మరించుకున్నారు. వారి త్యాగమే ఈరోజు భారతదేశాన్ని ప్రపంచంలో స్ఫూర్తిదాయక దేశంగా నిలబెట్టిందని వివరించారు. చివరగా కార్యక్రమంలో పాల్గొన్న స్వయంసేవకులు దేశభక్తి గీతాలను ఆలపిస్తూ "వందేమాతరం", "భారత మాతా కి జై" నినాదాలతో వేదికను మార్మోగించారు. ప్రధాన అతిథులు కార్యక్రమం అనంతరం దౌల్తాబాద్, రాయపోల్ ప్రాంతాల్లో శాఖా విస్తరణకు పునాదులు వేసి, శతాబ్దోత్సవం సందర్భంగా గ్రామ గ్రామాన సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. దేశం కోసం సేవే ధర్మం ఆర్ఎస్ఎస్ ఆదర్శం. కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వాయిదా



- **హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్, అక్టోబర్ 05 (ప్రజా స్వరం) :**

స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం వాయిదా వేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా అధికారులు అందుబాటులో ఉండరని మెదక్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు నిర్వహణలో భాగంగా ప్రజావాణి దరఖాస్తులు కేవలం హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే స్వీకరిస్తామని ప్రజలు సహకరించాలన్నారు.



# బషీరాబాద్ మండలంలో భారీ వర్షం

- **వికారాబాద్ జిల్లాలో ఉప్పొంగి ప్రవహించిన కోటపల్లి ప్రాజెక్ట్**

**వికారాబాద్, అక్టోబరు 5(ప్రజా స్వరం) :**

వికారాబాద్ జిల్లాలో ఆదివారం తెల్లవాఝాము నుండి ఉదయం 6 గంటలవారకు భారీ వర్షం కురిసింది. జిల్లాలోని బషీరాబాద్ మండలంలో అత్యధికంగా 70 మిల్లీ మీటర్ల మేర వర్షపాతం నమోదయింది. కాసింపూర్, రెడ్డిగానాపూర్, మంతట్టి, తాండూరు మండలం కరణ్కోట్ తదితర గ్రామాల పరిధిలో భారీ వర్షం కురిసింది. అలాగే ధరూర్, కొట్పల్లి, బంటారం మండలాల్లో కూడా అధిక వర్షం కురవడంతో కోటపల్లి ప్రాజెక్ట్ ఉప్పొంగి ప్రవహిస్తోంది. 24 అడుగుల పై వరద పారింది. దీంతో కొట్పల్లీ, ద్యాచారం వాగులు ఉధృతంగా ప్రవహించాయి.



## మానవత్వం చాటుకున్న కుంటాల నవీన్, అనిల్

**మేడ్చల్, (ప్రజాస్వరం):**

టీ తాగడానికి వెళ్లిన అన్నదమ్ములకు రెండున్నర తులాల బంగారు గొలుసు దొరికిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని బాసురేగడి గ్రామంలో నివాసముంటున్న కుంటాల నవీన్ కుమార్, కుంటాల అనిల్ కుమార్ లు ఆదివారం సాయంత్రం వారు నివాసం ఉంటున్న గ్రామం నుంచి గండిమైసమ్మ గ్రామ సమీపంలో ఉన్న పిస్తాహౌస్ లో చాయ్ తాగి తిరిగి వస్తున్న సమయంలో వారికి రెండున్నర తులాల బంగారు గొలుసు దొరికింది. ఈ విషయాన్ని గుండ్లపోచంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారేపల్లి సుధాకర్ కు తెలియజేయగా మారేపల్లి సుధాకర్ సహకారంతో కుంటాల నవీన్ కుమార్, కుంటాల అనిల్ కుమార్ లు దుండిగల్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి స్టేషన్లో విధులలో ఉన్న సబ్ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డికి బంగారు గొలుసును అందజేశారు. అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డి గొలుసు పోగొట్టుకున్న వారిని పిలిపించి రెండున్నర తులాల బంగారు గొలుసును అందజేశారు. మానవతా దృక్పథంతో దొరికిన రెండున్నర తులాల బంగారు గొలుసును



పోలీసులకు అప్పగించి మానవత్వం చాటుకున్న కుంటాల నవీన్ కుమార్, కుంటాల అనిల్ కుమార్ లను సబ్ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డి తో పాటు సిబ్బంది అభినందించారు.

## మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి సన్మానం

**మిర్యాలగూడ/ వేములపల్లి అక్టోబర్ 5 (ప్రజా స్వరం) :**



రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి మండలంలోని దాక్షాయిని ఫుడ్ ప్రోడక్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్ణాటక రమేష్ హాజరయ్యారు. నూతనంగా ఎంపికైన వారిని పూలమాలులతో శాలువులతో సన్మానించి అభినందించారు . ఈ కార్యక్రమంలో నూతన అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కార్యదర్శులు భోగవల్లి వెంకటరమణ, చౌదరి, ఉపాధ్యక్షులు గోళ్ల రామ శేఖర్, కోశాధికారి గందె రాము, కార్యదర్శి పోలిశెట్టి ధనుంజయ, వీరితోపాటు మరికొందరు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాక్షాయిని ఫుడ్ ప్రోడక్ట్ యాజమాన్యం జె వి రమణ, చలమారెడ్డి, తిరుపతిరావు ,గోపి, సురేందర్, రవి ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత నిమజ్జన ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే





**పరిగి, అక్టోబర్ 5(ప్రజా స్వరం):**

పరిగి పట్టణంలో ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన దుర్గామాత నిమజ్జన ఉత్సవాలలో పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు ,భక్తులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుర్గామాత ప్రతిమకు పూలమాలలు అర్పించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ, దసరా పండుగలో దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఇంటా సంతోషం, శాంతి, ఐశ్వర్యం నెలకొలవాలని ఆకాంక్షించారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**దౌల్తాబాద్, అక్టోబర్ 5 (ప్రజాస్వరం):**



దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మద్దెల స్వామి తండ్రి పోచయ్య స్వర్గస్తులైనారు. స్థానికంగా ఘనంగా అంత్యక్రియలు నిర్వహించగా, ఈ కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి స్వయంగా హాజరై మద్దెల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల సమయంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి స్వయంగా పాడెను మోసి, కుటుంబ సభ్యులను ఓదార్చడం అందరి మనసులను కదిలించింది. ఆయన మాట్లాడుతూ - "మద్దెల స్వామి కుటుంబం పార్టీ పట్ల విశ్వాసం కలిగిన సత్యనిష్ఠమైన కుటుంబం. ఈ దుఃఖ సమయంలో మేమంతా వారి పక్కన ఉన్నాము" అన్నారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పడాల రాములు, మాజీ ప్రజాప్రతినిధులు, మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రెస్ మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అంత్యక్రియల అనంతరం నేతలు స్వర్గస్తునికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. స్థానిక ప్రజలు మద్దెల కుటుంబం పట్ల సానుభూతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబం ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తి ప్రసాదించాలని దేవుని ప్రార్థించారు.

## నూతనకల్ లో ముగిసిన టోర్నమెంట్



**మేడ్చల్, (ప్రజా స్వరం):**

ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని నూతనకల్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ సీజన్2 ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో మొత్తం ఆరు జట్లు పాల్గొనగా ఫైనల్ లో స్మాషర్స్, స్టిల్ కామెండర్స్ జట్లు తలపడగ రాము సారద్యంలో స్టీల్ కమాండర్స్ జట్టు ఫైనల్ విజేతగా గెలుపొందింది. ఫైనల్లో అద్భుతంగా బౌలింగ్ చేసి మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన నందుకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. బ్యాటింగ్ లో అద్భుతంగా రాణించిన కుమ్మరి సాయికి బెస్ట్ బ్యాటర్ అవార్డు, నవీన్ కుమార్ కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు, చిన్నోళ్ల అక్షయ్ లకు బెస్ట్ బౌలర్ అవార్డులు అందుకున్నారు. అనంతరం టోర్నమెంట్ నిర్వహించడానికి ముందుకు వచ్చిన స్పాన్సర్లు మంగలి శ్రీనాథ్, వడ్ల సాయికుమార్, మధు యాదవ్ లు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడతాయని, యువత నేడు మొబైల్ ఫోన్ల వాడకం వల్ల క్రీడలలో రాణించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ యువకులు పాల్గొన్నారు.




# హిందూ సమాజం జాగృతం కావాలన్నదే లక్ష్యం

**మెదక్, అక్టోబర్ 05 (ప్రజా స్వరం) :**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాలు ఆదివారం మెదక్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాల భాగంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సేవకులు పూర్తి గణవేష్ తో పథ్ సంచాలన్ కార్యక్రమం పట్టణంలోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల నుండి రాందాస్ చౌరస్తా, పాత బస్టాండ్, పెద్ద బజార్, బాలాజీ మఠం, ఆర్టీసీ డిపో, పోస్టాఫీస్ ప్రధాన రోడ్డు మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యేష్ట స్వయం సేవకులు కులకర్ణి నర్సింగరావు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందుకు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో వివిధ రకాలుగా శత జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. అందులో భాగంగా మెదక్ పట్టణంలో పథ్ సంచాలన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటానికి డాక్టర్ హెడ్గెవార్ ఆర్ఎస్ఎస్ ను స్థాపించారని అన్నారు. హిందూ సమాజం జాగృతం కావాలన్నదే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.












EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336, EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999